# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 133 పేజీలు - 6 సోమవారం 07 ఏప్రిల్ 2025


## బాల రాముడి నుదుటిపై సూర్య తిలకం



**తొలి అక్షరం/అయోధ్య,ఏప్రిల్ 06:** శ్రీరామ జన్మభూమి అయోధ్యలోని బాల రాముడి నుదుటిపై సూర్య తిలకం శోభాయమానంగా ప్రకాశించింది. శ్రీరాముడు జన్మించిన పర్వదినం శ్రీరామ నవమి సందర్భంగా సూర్య కిరణాలు నేరుగా ఆయన నుదుటిని తాకాయి. ఆదివారం మధ్యాహ్నం కచ్చితంగా 12 గంటలకు ఈ దృశ్యం భక్తులకు కనువిందు చేసింది. దీంతో భక్తులంతా భక్తిపారవశ్యంలో ఓలలాడారు. దివ్యానుభూతికి లోనయ్యారు. శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా భక్తులు భజనలు, రామ నామ జపాలు, రామాయణ పారాయణలు చేశారు.

## భద్రాచలంలో సీతారాముల కళ్యాణం..

### పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం దంపతులు



**తొలి అక్షరం/భద్రాచలం,ఏప్రిల్ 06:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారా ముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కళ్యాణోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. తన సతీమణి గీతతో కలిసి స్వామివారికి రాష్ట్రప్రభుత్వం తరఫున సిఎం రేవంత్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. సీతారాముల కళ్యాణ వేడుకలో సీఎం రేవంత్ దంపతులతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, పలువురు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణ వేడుకను తిలకించేందుకు ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా రామ నామస్మరణతో మార్మోగుతోంది.

## దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే బ్రిడ్జ్ ప్రారంభం

**తొలి అక్షరం/చెన్నై:ఏప్రిల్ 06:** దేశంలోనే తొలి వర్టికల్ రైల్వే లిఫ్ట్ బ్రిడ్జ్‌ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. తమిళనాడులోని రామనాథపురంలో రూ.535 కోట్లతో దీనిని నిర్మించారు. పంబన్ బ్రిడ్జ్‌గా పిలిచే ఈ వంతెనను ప్రధాని జాతికి అంకితం చేశారు. సముద్రమట్టానికి 22 మీటర్ల ఎత్తులో నిర్మించిన ఈ వంతెన పొడవు 2.2 కిలోమీటర్లు. ఈ వంతెన కింద ఓడల రాకపోకలు జరిగే విధంగా వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. 2019 మార్చి 1న మోడీ ఈ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయగా.. 2020లో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ పనులు చేపట్టి నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసింది.భారీ పడవలు వెళ్లడానికి వంతెనలోని 73 మీటర్ల పొడవు, 660 టన్నుల బరువున్న భాగం 17 మీటర్ల ఎత్తుకు లేవటం దీని ప్రత్యేకత. దీంతో పాటు రామేశ్వరం-తాంబారం మధ్య నడిచే ప్రత్యేక రైలును, అదే విధంగా వంతెన కిందగా వెళ్లే కోస్ట్ గార్డ్ నౌకను మోడీ ప్రారంభించారు. కొత్త రైలులో విద్యార్థులు, ఇతర ప్రయాణికులు సందడి చేశారు.



## వక్ఫ్ చట్టంలో మార్పులకు రాష్ట్రపతి ఆమోదం

- స్వాతంత్ర్యం పూర్వపు ముసల్మాన్ వక్ఫ్ చట్టం రద్దు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 06:** పార్లమెంట్ ఉభయ సభల్లో వాడిగా వేడిగా చర్చ అనంతరం ఇంతకు ముందు పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోద ముద్ర వేశారు. ముర్ము ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు 2025ను కూడా ఆమోదించారు. 'పార్లమెంట్ ఆమోదించిన ఈ దిగువ చట్టానికి శనివారం (5న) రాష్ట్రపతి అంగీకారం లభించింది. ఇందు మూలంగా సాధారణ సమాచారం కోసం ప్రచురించడమైంది: ది వక్ఫ్ (సవరణ) చట్టం 2025' అని ప్రభుత్వం ఒక నోటిఫికేషన్‌లో తెలియజేసింది. 13 గంటలకు పైగా చర్చ అనంతరం రాజ్యసభ వివాదాస్పద శాసనానికి

వివరాలు 2లో

## పార్టీలో గుర్తింపు కోసం బండి ఆరాటపడుతున్నారు: మహేశ్‌కుమార్




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 06:** కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వమే తెలంగాణలో సన్నబియ్యం ఇస్తే.. మరి దేశమంతా ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. సొంత పార్టీలో గుర్తింపు కోసం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బండి ఆరాటపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి బండి

వివరాలు 2లో

## ఏ పార్టీకి మద్దతు తెలపం: పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 06:** బిజెపి, బిఆర్‌ఎస్ ఒప్పందంలో భాగంగానే.. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పోటీలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలపై పొన్నం స్పందించారు. బిజెపి, బిఆర్ ఎస్ ఒప్పందంలో భాగంగానే బిజెపి నామినేషన్ జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము తటస్థమని ఏ పార్టీకి మద్దతు తెలపమని చెప్పారు. తమకు బలం లేకపోవడం

వివరాలు 2లో

## కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా కాపాడుకుందాం

- విద్యార్థులకు, పర్యావరణ ప్రేమికులకు,ప్రజలకు కెటిఆర్ బహిరంగ లేఖ
- హెచ్‌సియు విద్యార్థుల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం అపవాదులు
- విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర
- యూనివర్సిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ చేస్తున్న కుట్రలపై మండిపాటు
- నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయి
- కంచె గచ్చిబౌలి కోసం కదిలి వచ్చిన విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కెటిఆర్ ధన్యవాదాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 06:**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్నదని ఆరోపించారు. హెచ్‌సియు విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతం అని కొనియాడారు. పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కెటిఆర్

వివరాలు 2లో

## ఊపందుకోనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



- బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధిక కేటాయింపులు
- రూ.12,571 కోట్లను కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక
- ఎంపిక ప్రక్రియను ముమ్మరం చేసిన అధికారులు
- ఈనెలాఖరులోగా లబ్ధిదారులను ప్రకటించనున్న ప్రభుత్వం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 06:**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఊపందుకోనుంది. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్లకు పెద్దపీట వేసి ఈ పథకానికి నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చింది. కాంగ్రెస్ పేర్కొన్న ఆరు గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇళ్లను ఎక్కువగా నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో కొత్త ఇళ్లను నిర్మించడమే కాకుండా గత ప్రభుత్వ హయాంలో వివిధ దశల్లో నిలిచిపోయిన రెండు పడక గదుల ఇళ్లను కూడా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో

వివరాలు 2లో

## రైతులపై ప్రేమతో పనిచేయాలి.. పగతో కాదు: హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 06:** కాళేశ్వరంను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ఉత్తర తెలంగాణకు అద్భుతమైన ప్రాజెక్టు అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రాజెక్ట్‌ల్లో నీళ్లున్నా, ఉద్దేశ పూర్వకంగానే విడుదల చేయలేదని హరీష్ రావు చెప్పారు. రైతులే స్వచ్ఛందంగా కాల్వలు తవ్వుకొని నీళ్లు తీసుకుపోతున్నారని తెలియజేశారు. రైతులపై ప్రేమతో పనిచేయాలి.. పగతో కాదని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక కాలువల భూసేకరణకు రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. భూసేకరణకు రూ. 20 కోట్లు విడుదల చేయాలని.. ఆయకట్టు పెరుగుతుందని హరీష్ రావు పేర్కొన్నారు.



## పాలకుడు ఆదర్శనీయుడిగా ఉండాలి: చంద్రబాబు



**తొలి అక్షరం/అమరావతి:ఏప్రిల్ 06:** పాలనతో ప్రజాస్వామ్య ప్రాధాన్య తను ఆనాడే రాముడు తెలిపారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించిందని చెప్పారు. పాలకుడు ఆదర్శనీయుడిగా ఉండాలని తన పాలనతో

వివరాలు 2లో

## వక్ఫ్ బోర్డులపై ఆధిపత్యాన్ని కేంద్రం కోరుకోవడం లేదు



2లో

## వక్ఫ్ చట్టంలో మార్పులకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సమ్మతి తెలిపిన అనంతరం బిల్లును పార్లమెంట్ శుక్రవారం తెల్లవారు జామున ఆమోదించిన విషయం విదితమే. బిల్లుపై చర్చలో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవి బిల్లును 'ముస్లిం వ్యతిరేకం'గాను, 'రాజ్యాంగ విరుద్ధం'గాను అభివర్ణించాయి. కాగా, ప్రభుత్వం ఈ 'చరిత్రాత్మక సంస్కరణ' మైనారిటీ సమాజా నికి ప్రయోజనం కలిగిస్తుందని స్పష్టం చేసింది. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది వోటు వేయగా, బిల్లుకు సభ ఆమోదం లభించింది. బిల్లును లోక్‌సభ గురువారం తెల్లవారు జామున ఆమోదించింది. సభలో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది వోటు వేశారు. కాగా, రాజ్యసభ తన సమ్మతి తెలియజేయడంతో పార్లమెంట్ ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లును ఆమోదించింది. లోక్‌సభ ఇదివరకే బిల్లుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన తరువాత ముసల్మాన్ వక్ఫ్ చట్టం 1923 రద్దు అయింది.

## పార్టీలో గుర్తింపు కోసం బండి ఆరాటపడుతున్నారు: మహేశ్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్‌కి కనిపించడం లేదా అని అడిగారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు ఉండటం వల్లే బిసి రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని అన్నారు. హెచ్‌సియూ అంశాన్ని రాజకీయ అవసరాల కోసం మాట్లాడటం సరైంది కాదని స్పష్టం చేశారు. బండి సంజయ్‌కి రోజురోజుకీ అభద్రత భావం పెరిగిపోతోందని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా వ్యాఖ్యలు చేస్తే.. సహించేది లేదని హెచ్చరించారు.

## ఏ పార్టీకి మద్దతు తెలపం: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

వల్లే బరిలో నిలవలేదని పొన్నం తెలియజేశారు. బలం లేని చోట బిజెపి ఎలా గెలుస్తుందని ప్రశ్నించారు. గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లోనూ బిజెపికి బిఆర్ఎస్ సహకరించిందని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిఆర్ఎస్ నేతకు బినామీగా వ్యవహరిస్తున్నారని మంత్రి పొన్నం విమర్శించారు.

## పాలకుడు ఆదర్శనీయుడిగా ఉండాలి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

రుజువు చేసుకున్నారని చంద్రబాబు తెలియజేశారు. సిఎంతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సకల ప్రాణికోటికి హితవు కలిగించే సాధుమూర్తి శ్రీరాముడు అని పవన్ అన్నారు. ఒక నాయకుడు ఎంత నిబద్ధతతో పాటించాలో రాముడి నుంచి గ్రహించాలని, కలియుగంలోనూ రామ నామం వాడవాడలా మార్మోగుతోందని వెల్లడించారు. దుష్ట పాలనకు ప్రజలు ధర్మబద్ధంగా చరమగీతం పాడారని చెప్పారు. రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నానని, రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని పవన్ పేర్కొన్నారు. ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శనం శ్రీరాముడని, పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని లోకేష్ తెలిపారు. ధర్మమార్గంలో నడిచిన వారికి శ్రీరాముడు తోడుగా ఉంటాడని, శ్రీరామనవమి అందరికీ సుఖసంతోషాలు అందించాలని నారా లోకేష్ స్పష్టం చేశారు.

## సాగర్‌పై సీఆర్‌పీఎఫ్ బలగాల ఉపసంహరణ!

**తొలి అక్షరం/నందికొండ, ఏప్రిల్ 6:** నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌పై విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాల ఉపసంహరణకు ఉన్నతాధికారులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌పీఎఫ్ అధికారులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ఒక రోజు ముందు వరకు నాగార్జునసాగర్ డ్యామ్‌పై విధులను ఎస్పీఎఫ్ బలగాలు చేపట్టాయి. ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడి పోలీసులతో డ్యాం 13వ గేట్ వరకు తమ స్వాధీనంలోకి తీసుకుంది. రెండు రాష్ట్రాల మధ్య అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్యామ్‌పై ఎస్పీఎఫ్ బలగాలను తొలగించి, సీఆర్‌పీఎఫ్ బలగాలను కేంద్రం ఏర్పాటు చేసింది. 15 నెలలుగా సీఆర్‌పీఎఫ్ బలగాలు రెండుగా విడిపోయి 13 గేట్ వరకు తెలంగాణవైపు ఒక బృందం, 13వ గేట్ నుంచి ఆంధ్రా వైపు మరొక బృందం విధులు నిర్వహిస్తున్నాయి. పూర్తిస్థాయిలో ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు లేకపోవడంతో వేచిచూస్తున్నట్లు ఎస్‌పీఎఫ్ అధికారులు తెలిపారు.



# కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నదని పేర్కొన్నారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని కెటిఆర్ తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. 400 ఎకరాల పర్యావరణం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 734 జాతుల మొక్కలు, 220 పక్షులు, 15 సరీసృపాలు, 10 క్షీరదాల ఆవాసం నాశనం కాకుండా ఆపుదాం అని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ దళారి మాదిరి ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. **పోరాటం ఇంకా మిగిలే ఉంది.. అందరూ కలిసి రావాలి...** రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ కోసం, బెదిరింపు ధోరణిలో ఏకో పార్క్ ఏర్పాటు అంటూ, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్న మాటలను కెటిఆర్ తన లేఖలో ఎండగట్టారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రాపగండ చేస్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా నిలిచిందని అన్నారు. విద్యార్థుల పోరాటం ఫలించి సుప్రీంకోర్టు ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను అడ్డుకున్నదని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని తెలిపారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలి ఉందని అన్నారు. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. **విద్యార్థులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది...** ఇప్పటికే తమ పార్టీ తరఫున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించామని కెటిఆర్ తెలిపారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకొని, పర్యావరణం కోసం 400 ఎకరాలను వేలం వేసే ప్రయత్నాన్ని పూర్తిగా విరమించుకుంటున్నట్లు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కెటిఆర్ పిలుపునిచ్చారు.

# ఊపందుకోనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రూ.12,571 కోట్లను కేటాయించింది. లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పనుంది. మొదటి విడతలో ఇళ్లు మంజూరు కానీ వారి కోసం మరో జాబితా తయారు చేస్తోంది. రెండో విడతలో 30 వేల మందికి ఇళ్లు ఇవ్వనుండగా వారి జాబితాను ఈ నెలాఖరులోగా విడుదల చేయనుంది. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12,571 కోట్లను కేటాయించింది. గత బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.8,424.06 కోట్లను కేటాయించగా ఈసారి ఆ నిధులను రూ.4,147 కోట్లకు పెంచింది. ఏటా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో గరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున కేటాయిస్తోంది. కానీ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం చూస్తే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏటా రూ.22,500 కోట్లు అవసరమవుతాయి. ఇందులో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను కేటాయించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేల రూపాయలను అందిస్తోంది. కేంద్ర వాటాగా రాష్ట్రానికి మరో రూ.1000 కోట్లు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటివరకు రాష్ట్రంలో 80.54 లక్షల దరఖాస్తులు రాగా అధికారులు వాటిని ఇందిరమ్మ ఇళ్ల యాప్‌తో సర్వే జరిపి ఎల్- 1,2,3 విభాగాలుగా వర్గీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై దృష్టి : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున, ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక ఉండేలా జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి 72 వేల లబ్ధిదారులతో జాబితాను రూపొందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ గ్రామాన్ని వదిలేసి మిగతా గ్రామాల నుంచి ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాయి. పలు నియోజకవర్గాల్లో సంబంధిత జాబితాలు ఎమ్మెల్యేల చేతికి వెళ్లాయి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల సూచనలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుంటూ, మొత్తంగా రెండు విడతల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితా రూపొదించారు. దాన్ని ఈ నెలాఖరులోగా లబ్ధిదారులను ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో అప్పటిలోగా కనీసం పునాది, పిల్లర్ల వరకు నిర్మాణాలు పూర్తి చేయనున్నారు. అలాగే లబ్ధిదారుల ఖాతాలో సంబంధిత సొమ్ము జమచేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది. అందుకు అనుగుణంగా అధికారులు కూడా ఆ ప్రక్రియను వేగవంతం చేశారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామం చొప్పున 72 వేల మంది లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో చాలా మంది అనర్హులు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో 72 వేల మందికి గాను 42 వేల మందికే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాలను ప్రభుత్వం జారీ చేసినట్లు సమాచారం. మిగతా 30 వేల మంది లబ్ధిదారులపై మళ్లీ విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రెండో జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో జల్లెడ పట్టాలని జిల్లా అధికారులకు గృహ నిర్మాణశాఖ నుంచి ఆదేశాలు వెళ్లాయి. ఇటీవల జరిగిన సమావేశంలోనూ ఈ మేరకు గృహ నిర్మాణశాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గదర్శకం చేసి ఆ విధంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే : నిరుపేదలకు ఆవాస సదుపాయం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ' పేరిట ఇళ్లు నిర్మించనున్న విషయం తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ఇంటింటి సర్వే నిర్వహిస్తోంది. పథకం లబ్ధిదారులు అందుబాటులో ఉన్న స్థలంలోనే రూ.5 లక్షలతో అందంగా ఎలా ఇంటిని కట్టుకోవాలో అధికారులు సుదీర్ఘ కసరత్తు చేశారు. ఇందుకు సంబంధించి 2 నమూనాలు రూపొందించారు. ఆయా నమూనాల్లో ఇళ్లను నిర్మించుకునేందుకు వీలుగా లబ్ధిదారులకు అవగాహన కోసం అక్కడక్కడ ఓ మోడల్ గృహం నిర్మించారు. ఈ పద్ధతుల్లో ఇంటి పనులు చేపడితే రూ.5 లక్షలతోనే పూర్తి చేయొచ్చునని అధికారులు చెబుతున్నారు. మోడల్ నిర్మాణాల కోసం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా స్థలాలను ఇప్పటికే ఎంపిక చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో వీటిని నిర్మించాల్సి ఉండగా స్థలాభావం వల్ల కొన్ని చోట్ల తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితా : జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగే అవకాశం ఉండడంతో ఈ ఎన్నికల లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. మొదటి విడతలో ఎంపిక చేసిన గ్రామాలను కాకుండా మిగతా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. మరికొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు జాబితాలు అందాయి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల సలహాలు కూడా తీసుకుంటున్నారు. మొత్తం రెండు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితా తయారు చేస్తున్నారు. తుది జాబితాను ఈ నెలాఖరులోగా ప్రకటించనున్నట్లు తెలిసింది.

# వక్ఫ్ బోర్డులపై ఆధిపత్యాన్ని కేంద్రం కోరుకోవడం లేదు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 06:** వక్ఫ్ బోర్డులపై ఆధిపత్యాన్ని కేంద్రం కోరుకోవడం లేదని, కానీ అవి చట్టానికి లోబడి పని చేసేలా చూడాలని అనుకుంటున్నదని, దాని వల్ల వాటి ఆస్తులను ముస్లిం సమాజం విద్య, ఆరోగ్య సేవలు, ఉపాధి కల్పన ప్రోత్సాహానికి ఉపయోగపడతాయని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆదివారం స్పష్టం చేశారు. బిజెపి 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ, తుర్కియే, పలు ఇతర ముస్లిం దేశాల్లోని ప్రభుత్వాలు వక్ఫ్ ఆస్తులను తమ నియంత్రణలోకి తెచ్చుకున్నాయని చెప్పారు. 'వాటిని (వక్ఫ్ బోర్డులను) నిర్వహిస్తున్నవారిని నిబంధనల ప్రకారం వ్యవహరించాలని మాత్రమే మేము కోరుతున్నాం. మీరు నిబంధనల ప్రకారం ఆ పని చేయవలసి ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'మేము వక్ఫ్ బోర్డు కట్టడిని కోరుకోవడం లేదు. వాటి నిర్వాహకులు చట్టం పరిధిలో పని చేసి, నిర్ధారిత నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూడడం మా లక్ష్యం. వక్ఫ్ ఆస్తులు, నిధులను విద్యను ప్రోత్సహించడానికి, ముస్లిం సమాజం ఆరోగ్య సేవలు, ఉద్యోగావకాశాలు కల్పించడానికి అంకితం చేయాలి' అని బిజెపి అధ్యక్షుడు తెలియజేశారు. ప్రసంగానికి ముందు నడ్డా బిజెపి ప్రధాన కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపిలు, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా సహా పలువురు పార్టీ నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. 1951లో భారతీయ జన సంఘ్‌తో బిజెపి రాజకీయ ప్రస్థానాన్ని నడ్డా గుర్తు చేస్తూ, అది ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీ అయిందని, ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, కాంగ్రెస్ వలె కాకుండా తన సైద్ధాంతిక పునాది నుంచి పార్టీ ఎన్నడూ మళ్లలేదని, 'సైద్ధాంతికంగా బలహీనం' అయిన కారణంగా కాంగ్రెస్ కాలక్రమేణా క్షీణిస్తోందని వివరించారు. 'ఇప్పుడు మాకు లోక్‌సభలో 240 మంది సభ్యులు ఉన్నారు, రాజ్యసభలో 98 మందికి పైగా సభ్యులు ఉన్నారు, దేశవ్యాప్తంగా 1600 మందికి పైగా ఎంఎల్‌ఎలు ఉన్నారు. మేము ఇప్పుడే మా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముగించాం, బిజెపి సభ్యుల సంఖ్య 13.5 కోట్లు దాటింది. మాకు దేశంలో పది లక్షల మందికి పైగా క్రియాశీలక పార్టీ కార్యకర్తలు ఉన్నారు' అని నడ్డా తెలియజేశారు. 'శాస్త్రీయ వృద్ధి'ని చూసిన ఏకైక రాజకీయ పార్టీ బిజెపి అని ఆయన చెప్పారు. 'సంస్థ విస్తరణ, ఎన్నికల్లో విజయం ఒక కళ, ఒకసైన్స్' అని ఆయన పేర్కొన్నారు. 'మా ప్రత్యర్థులు పార్లమెంట్‌లో మమ్మల్ని అవహేళన చేస్తున్నప్పటికీ మాది ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అని కూడా వారు చెబుతుంటారు. తుదకు మా ప్రత్యర్థులు మా బలాన్ని గుర్తిస్తున్నారు' అని నడ్డా తెలిపారు. బిజెపి ఎల్లప్పుడూ దేశమే ముందు అనే విధానాన్ని పాటించిందని, భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని, చరిత్రను ప్రోత్సహించేందుకు కృషి చేసిందని, పార్టీ హయాంలో అయోధ్యలో 'అద్భుతమైన' రామాలయ నిర్మాణం జరిగిందని నడ్డా తెలియజేశారు. అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ సారథ్యంలోని



కాంగ్రెస్ షా బానో కేసులో ముస్లిం సమాజంలోని కొన్ని వర్గాల నుంచి ఒత్తిడికి 'లొంగి' సంతుష్టి రాజకీయాలు చేసిందని ఆయన విమర్శించారు. 'ముస్లిం మహిళల సముద్ధరణకు సుప్రీం కోర్టు పిలుపు ఇచ్చినప్పటికీ కచ్చితమైన చర్య తీసుకునే ధైర్యం ఎవ్వరికీ లేకపోయింది' అని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి, ముస్లిం మహిళలకు విముక్తి కలిగించిందని ఆయన తెలిపారు. పాకిస్తాన్‌లో 'మతపరమైన వేధింపులు' ఎదుర్కొన్న తరువాత భారత్‌కు వచ్చిన వారికి మోడీ ప్రభుత్వం పౌరసత్వ హక్కులు కూడా ప్రసాదించిందని బిజెపి అధ్యక్షుడు వెల్లడించారు. 'వలసవాద మనస్తత్వం నుంచి బయటకు వస్తామని మేము చెప్పాం. రాజ్‌పథ్ ఇప్పుడు కర్తవ్య పథ్ అయింది. (ఇండియా గేట్ సమీపంలో) సుభాష్ చంద్ర బోస్ విగ్రహ ప్రతిష్ఠాపన కూడా జరిగింది' అని నడ్డా తెలియజేశారు.

# 131 రోజుల తర్వాత.. నిరాహార దీక్ష విరమించిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్

**తొలి అక్షరం/చండీగఢ్,ఏప్రిల్ 06:** పంజాబ్‌కు చెందిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్వాల్ 131 రోజుల తర్వాత నిరాహార దీక్షను విరమించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను కోరారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టపరమైన హామీ, ఇతర రైతు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం చర్యల కోసం గత ఏడాది నవంబర్ 26న జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో రైతు సంఘాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరాహార దీక్ష ముగించాలని రైతుల సమావేశంలో కోరారు. ఈ నేపథ్యంలో శనివారం హాస్పిటల్ నుంచి ఇంటికి చేరుకున్న జగ్జీత్ సింగ్ దల్వాల్, రైతుల విన్నపం మేరకు ఆమరణ నిరాహార దీక్షను ఆదివారం ముగించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను ఆయన కోరారు. మరోవైపు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా నిరాహార దీక్షను విరమించాలని జగ్జీత్ సింగ్ దల్వాల్‌ను శనివారం కోరారు. రైతుల డిమాండ్లపై రైతు సంఘాల ప్రతినిధులతో మే 4న కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని బిట్టు హామీ ఇచ్చారు. 'మీ ఆరోగ్యం చాలా ముఖ్యం. పంజాబ్ ప్రజ లకు మీ జీవితం విలువైనది. రైతులు, రైతు కూలీల పోరాటానికి మీ నాయకత్వం ఎల్లప్పుడూ అవసరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.



# తొర్రూర్‌లో ఘనంగా శ్రీరామ కళ్యాణ మహోత్సవం

● శ్రీ రామాంజనేయ దళ్ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 06:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని పాటిమీద ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి పండుగ శ్రీరామకళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ రామాంజనేయ దల్ సంస్థ అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటించాలని శ్రీరామకళ్యాణ మహోత్సవం ప్రసాద వితరణ కోసం మన సంఘం కార్యకర్తలు మరియు దాతల సాయంతో ప్రసాద వితరణ చేయడం చాలా సంతోషమని ఇలాగే ప్రతి ఒక్క హిందు బంధువు ముందుకు వచ్చి మన హిందూ పండగలను ఘనంగా జరుపుకోవాలని ఐక్యమత్యమే మహాబలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు

# దాట్ల గ్రామంలో ఘనంగా శ్రీరామ కళ్యాణ మహోత్సవం

● దాట్ల రామాంజనేయ మందిర కమిటీ ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 06:** దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఘనంగా శ్రీరామ కళ్యాణ మహోత్సవం రామాంజనేయ మందిర కమిటీ ఆధ్వర్యంలో రామాంజనేయ మందిర కమిటీ సభ్యులు అధ్యక్షుడు నర్కుటి చిన్న వెంకన్న ఉపాధ్యక్షుడు మోటం చిన్న వెంకన్న క్యాషియర్ నర్కుటి రాఘవులు ప్రధాన కార్యదర్శి నర్కుటి మంగయ్య ఉప కార్యదర్శి టేకి శీను సభాపతి మిర్యాల వెంకన్న సలహాదారుడు తూర్పాటి మలుసురు ప్రచారకర్త పేర్ల శంకరి పేర్ల సమ్మయ్య పూజారులు నర్కుటి అబ్బ స్వామి టేకు సమ్మయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ ఆశీస్సులు అందరి మీద ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దాట్ల మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ దాట్ల కుల పెద్ద మనుషులు నాయకులు యువ నాయకులు తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ శోభాయాత్రకు అంతా సిద్ధం భారీగా సిద్ధం చేస్తున్న హిందూ వాహిని సైనికులు

● భారీ శ్రీరాముని విగ్రహంతో ఊరేగింపు కు సిద్ధం చేస్తున్న హిందూ వాహిని కార్యకర్తలు ● శ్రీరాముని భారీ విగ్రహానికి పూలదండలు, భారీ గజమాల అందజేసిన మంగ అశోక్ ముదిరాజ్ ● గత కొన్ని సంవత్సరాలుగా శోభ యాత్రకు అందజేస్తున్న మంగ అశోక్ ముదిరాజ్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్06:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని పలు దేవాలయాలలో శ్రీరాముని కళ్యాణ ఘట్టం అంగరంగ వైభవంగా జరిగింది. నేటి సాయంత్రం శ్రీరాముని శోభాయాత్రకు పట్టణంలోని మెయిన్ రోడ్ చౌరస్తా సర్వాంగ సుందరంగా తయారు కాబోతుంది. శోభాయాత్ర ఊరేగింపులో భారీ ఉత్సవ విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి మెయిన్ రోడ్డు చౌరస్తా కుండా ఈ భారీ ర్యాలీ కొనసాగుతుంది. హిందూ వాహిని ఆధ్వర్యంలో కొనసాగే ఈ యాత్రకు విశేష ఆదరణ లభిస్తుంది. అయితే ముఖ్యంగా శ్రీరామ శోభాయాత్రలో పాల్గొన్న ఉత్సవ విగ్రహాలకు గత కొన్ని సంవత్సరాలుగా పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగ అశోక్ ముదిరాజ్ భారీ గజమాలతో పాటు భారీ పూలదండలను అందజే స్తున్నారు. శ్రీరాముని పై భారీగా పూలను చల్లుతూ తన భక్తి భావాన్ని చాటుకుంటున్నాడు. గత కొన్ని సం.ఉగా ఆ భగవంతుని కరుణాకటాక్షాలు నాపై నా కుటుంబం పై చల్లగా ఉన్నందుకే శ్రీరాముని సేవలో పాల్గొంటూ నాకు తోచినంతలో భారీ పూలదండలు గజమాలలను అందజేస్తున్నానని అన్నారు.

# ధర్మ పరిరక్షకులు, ఏకపత్నీవ్రతుడు, అద్వితీయ పరిపాలకుడు, ఆదర్శమూర్తి శ్రీరామచంద్రుడు

● మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ● జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కనుల విందుగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ● కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ● స్వామివారి కల్యాణోత్సవానికి పోటెత్తిన భక్తజనం




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్06:** ధర్మ పరిరక్షకుడు, ఏకపత్నీవ్రతుడు, ఆదిత్వీయ పరిపాలకుడు, ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రమూర్తిని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీత రాముల కల్యాణ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించి, పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. శ్రీరామచంద్రమూర్తి తనకు ఎన్ని కష్టాలు వచ్చినా తన ధర్మాన్ని మాత్రం తప్పలేదని, ఆయన పాలన ఆదర్శంగా నిలిచిందని అన్నారు. హిందూ ధర్మంలో శ్రీరాముడు స్థానం మన హిందూ లోకానికి మొత్తం తెలుసని, ఆయన ఏకపత్నివ్రతుడిగా పేరుంది ఆదర్శమూర్తిగా వెలుగొందారని అన్నారు. రాజకుమారుడు అయినప్పటికీ 14 సంవత్సరాల పాటు అరణ్యవాసం చేస్తూ, తపస్సు చేశారని, తనకంటే తక్కువ స్థానంలో ఉన్న సామాన్య ప్రజలను సైతం తనతో సమానంగా చూసేవారని, ఆయన వ్యవహరించిన తీరు మానవ ధర్మానికి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఆయన జీవన విధానం మన హిందూ ధర్మానికి ఎన్నో బోధనలు చేసిందని, ఆయన పనితీరు జన్మజన్మలకు ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ప్రతి యేటా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా, కనుల విందుగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించడం సంతోషకరమని, మన హిందూ ధర్మానికి తలమానికమని కొనియాడారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి, జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. ఈ కల్యాణోత్సవంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లోని జానంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి

● సర్వాంగ సుందరంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన ఆలయ కమిటీ ● కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం ● కళ్యాణోత్సవం లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● సీతారాముల కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, అంజయ్య యాదవ్ ● వేడుకలో పాల్గొన్న నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య ముదిరాజ్, నాగర్ కుంట నవీన్ రెడ్డి ● యత్ర యత్ర రఘునాథ కీర్తనం తత్ర తత్ర కృత మస్తకాంజలిం బాష్పవారి పరిపూర్ణ లోచనం మారుతిం నమద రాక్షసాంతకం






**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 06:** ఆదర్శప్రాయం శ్రీరాముని వ్యక్తిత్వం,రామాయణం కేవలం ఒక కథ కాదు అది జీవన సారం కుటుంబ వ్యవస్థను ప్రతిబింబించే ఓ మహాకావ్యం శ్రీరామునిది ఒకే మాట ఒకే బాణం, ఏకపత్నీ వ్రతం వేయికళ్లతో ఎదురుచూసే శ్రీ సీతారాముల కల్యాణం షాద్ నగర్ పట్టణంలోని జనపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కనులపండుగగా జరిగింది . అందుకు వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు సుందరంగా ముస్తాబు చేశారు. పట్టణంలోని పలు కాలనీలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. తద్వారా పట్టణంలోని పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కల్యాణ ఘట్టం జరిగిన ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. అభిజిత్? నగ్నమందు శ్రీ సీతారాముల కల్యాణం జరిగింది . ఈ అభిజిత్? నగ్నమందే జీలకర్ర బెల్లాన్ని సీతారాముల తలపై పెడతారు.కమనీయంగా సాగే కల్యాణ వేడుకకు ప్రతి ఏటా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ప్రభుత్వం అందించడం ఆనవాయితీ . ఈసారి షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ రాములవారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా చలువ పందిళ్లు, ఫ్యాన్లు, కూలర్లు, అందుబాటులో ఉంచారు. సుమారు 20 మంది పోలీసులు మరియు ట్రాఫిక్ సిబ్బంది పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసింది.శ్రీరామ సీత కళ్యాణోత్సవం భారీ సంఖ్యలో పాల్గని శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని తిలకించిన పట్టణ ప్రముఖులు ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర కుంట నవీన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్,బీజేపీ నాయకులు అందె బాబాయ్య ముదిరాజ్, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, చల్ల శ్రీకాంత్ రెడ్డి,మరియు ఆలయ కమిటీ సభ్యులు అదేవిధంగా షాద్నగర్-జానంపేట పట్టణానికి చెందిన పుర ప్రముఖులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/రేగొండ, ఏప్రిల్ 6:** మండల కేంద్రంలో ఈరోజు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు .ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషేధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం సస్యశ్యామలంగా ఉందని ప్రపంచంలోనే మూడవ ఆర్థిక దేశంగా ఉందని కొనియాడారు. బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ ప్రసాదరావు. జిల్లా నాయకులు సుంకరీ మనోహర్. మెతుకుపల్లి బుచ్చిరెడ్డి. సర్వోత్తమ్ సర్వోత్తమరెడ్డి. దాసరి తిరుపతిరెడ్డి. పెండెల రాజు. బీజేవైఎం జిల్లా నాయకులు ఎండి గాలి ఫ్. గన్ రెడ్డి లింగారెడ్డి. శంకర్. మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి




**తొలి అక్షరం/హనుమకొండ, ఏప్రిల్ 6:** శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం హన్మకొండ 54 వ డివిజన్ హనుమాన్ నగర్ డబ్బాలు లోని ఆంజనేయ స్వామి దేవలయంలో జరిగిన నిమి వంశోద్ధవులు, మిథిలా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు గారి పుత్రి యగు ఛి.ల.సౌ సీతమాహలక్ష్మి - రఘు వంశోద్ధవులు , అయోధ్యా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ దశరథ మహారాజు జ్యేష్ట పుత్రుడు ఛి. శ్రీ రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, జిల్లా నాయకులు గుంటి స్వప్న వరుణ్ గౌడ్, నిఖిల్, గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, బోనగాని యాదగిరి గౌడ్, కేబుల్ టివి సతీష్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె రాహుల్ రెడ్డి, గుత్తికొండ సురేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.అర్.సి.పి పార్టీ మాజీ ఎమ్మెల్యేకు ముంబైకర్ల పరామర్శ

**తొలి అక్షరం/ముంబై, ఏప్రిల్ 6 :** ఇటివల, వై.ఎస్.అర్.సి.పి పార్టీ విజయవాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని గారు అనారోగ్య రీత్యా ముంబైలోని ప్రఖ్యాత ఆసియాటిక్ హార్ట్ హాస్పిటల్లో చేర్చిన విషయం అందరికి తెల్సిందే. అయితే ఇట్టి వార్త అందిన వెంటనే వారిని పరామర్శించడానికి తూర్పు అంధేరిలోని ఆంధ్రా యువజన సంఘం నాయకులు డాకె రామారావు, తెలంగాణ (అదానీ కార్మిక) నేత సిరిపంగి రవీందర్ గార్ల చొరవతో నేడు ఆదివారం సాయంత్రం హాస్పిటల్ చేరుకున్నాం. నానికి ఈ రోజు బైపాస్ సర్జరీ జరిగిందని, మూడు లేదా నాల్గు రోజుల్లో తమ ముంబై కార్యకర్తల్ని, అభిమానుల్ని కలవనున్నట్లు వారి తనయుడు కొడాలి నాగేశ్వరరావు తెల్పారు. ఈ సందర్భంగా ఆయనతో నాని గారి ఆరోగ్య విషయాలు ఫ్యామిలీ బాగోలు తెలుసుకున్నాం. అనంతరం ఆంధ్రప్రదేశ్ లోని వర్తమాన సామాజిక రాజకీయ అంశాల పట్ల తమ మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ పరామర్శ భేటీలో ఆంధ్రా యువజన సంఘం అధ్యక్షులు కొలాటి ప్రకాష్ గారితోపాటు కార్యకర్తలందరు సీరియస్ గా చర్చలో పాల్గొన్నారు. పోటో మధ్యలో ఉన్న గడ్డం గల వ్యక్తి నాగేశ్వరరావు గారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**తొలి అక్షరం/గంగాధర, ఏప్రిల్ 6:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఈరోజు గంగా ధరలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు శ్రీమాన్ సముద్రాలు వేణుగోపాల ఆచార్యులు,శ్రీమాన్ సముద్రాలు శ్యామసుందర్ ఆచార్యులు మరియు ఆలయ చైర్మన్ దే శెట్టి నరసయ్య కార్యదర్శి మడ్లపల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ గాలి పల్లి శ్రీనివాస్,దొడ్ల ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పొన్నం తిరుపతి, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, దూలం బాల గౌడ్ వివిధ కుల సంఘాల పెద్దలు అందరూ సహకరించి కళ్యాణ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో లలిత ట్రస్ట్ సేవా భక్తులు



**తొలి అక్షరం/గంగాధర, ఏప్రిల్ :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఈరోజు శ్రీరామ దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా జరిపినారు ఇట్టి కార్యక్రమానికి లలిత ట్రస్ట్ సేవకు వచ్చిన భక్తులు పుప్పాల మంజుల, గుడెల్లి దేవక్క, విలాసాగరం అంజవ్వ, గుర్రం లచ్చవ్వ, గుర్రం రేణుక, బత్తిని అరుణ రాజు, మాలేపు లక్ష్మి, బత్తిని భవాని తిరుపతి, విలాసాగరపు పుష్పల, విలాసాగరపు వందన, మల్యాల లక్ష్మి, సంతోషి,భూమవ్వ,కలికోట సువర్ణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము




**తొలి అక్షరం/గంగాధర, ఏప్రిల్ 6 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ( పత్తి కుంటపల్లి ) శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారామస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీరామగిరిలో సినిమా షూటింగ్ ప్రారంభం..!!

- క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎస్సై రమేష్ బాబు. -జానపద కళాకారుడు డాక్టర్.కళాధర్ రాజు..
- రామాయణఓ ఘట్టంలోని ఆధారంగా తెలంగాణ యాస భాషలో చిత్ర నిర్మాణం..
- సినిమా హీరో భరత్ వెలుగు..వెల్లడి.
- నూతన నటీ నటీనటులకు అవకాశం..



**తొలి అక్షరం/నెల్లికుదురు, ఏప్రిల్ 6:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో సినిమా షూటింగ్ ప్రారంభించారు. ఆదివారం శ్రీ వివేకానంద సంస్థ సమితి నిర్మాణ సాహిత్యంలో శ్రీ శ్రీ కృష్ణ రాయ కళావేదిక వద్ద లలిత నారాయణ సమర్పణలో వెలుగు క్రియేషన్ వి బి 3 ప్రొడక్షన్ పథకంపై నిర్మిస్తున్న సినిమాను స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు ప్రముఖ జానపద కళాకారుడు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు క్లాప్ కొట్టి ప్రారంభించా రు. ఈ సందర్భంగా హీరో భరత్ వెలుగు మాట్లాడుతూ శ్రీరామగిరిలో శ్రీరామగిరిలో తెలంగాణ సాంస్కృతిక ఇతివృత్తంలో జరిగే లొకేషన్ లను గుర్తించడం జరిగిందని ఈ షూటింగు నెలరోజులపాటు వివిధ లొకేషన్ లో తీయడం జరుగుతుందని ఇందులో పాల్గొనే హీరో మంజుశ్రీ శ్యాంసుందర్ గూడెం కథ శ్రీ రాజ్ డైరెక్టర్ అరవింద్ చిన్నపల్లి అసిస్టెంట్ డైరెక్టర్ కళ్యాణ్ వెల్లుల్ల మ్యూజిక్ ఏపీకే ప్రశాంత్ బాబు. తదితర తారాగణంతో చిత్రంషూటింగ్ జరుగుతుందన్నారు. గ్రామంలో కళాకారులు నటీనటులు చిత్ర నిర్మాణానికి తోడ్పలవాల్సిందిగా కోరారు. నూతన నటీనటులకు ఈ చిత్ర నిర్మాణంలో అవకాశం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్కృత సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి, డాక్టర్ ఆధూరి నరసింహారాజు గ్రామస్తులు గొల్లపల్లి యాదగిరి. గుట్టయ్య. గొల్లపల్లి నరేష్. రామగిరి ఉప్పలయ్య , తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి గ్రామంలో సీతా రాముల స్వామీ కళ్యాణమహోత్సవం

- కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/నందిగామ,ఏప్రిల్06:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల పరిధిలోని దేవుని మామిడిపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జిన్ కుంట నవీన్ గౌడ్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే మోహన్, జంగ నరసింహులు, నవీన్ గౌడ్,కొమ్ము కృష్ణ, చాకలి నరసింహులు, కుమార్ గౌడ్, కావలి కృష్ణ, మంకాల శ్రీశైలం, పసుల బుచ్చయ్య,సతీష్, ఆవుల శివ,చీకుర్తి సుదర్శన్, అనిల్ రెడ్డి, జంగయ్య, సీతారాములు, మల్లేష్, రవీందర్, షాద్ నగర్ నియోజకవర్గం స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినం... మాకందరికీ శుభదినం

- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ దవాఖానాలో పాలు బ్రెడ్లు పండ్లు పంపిణీ
- పంపిణీ చేసిన యువ నాయకుడు దినేష్ సాగర్, బీఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్06:** బడుగు బలహీన వర్గాల నాయకుడు, పార్టీని గ్రామ గ్రామాన పటిష్ట పరుస్తూ, అన్నా అని పిలిస్తే వెంటనే స్పందించే మంచి మనసు, మానవత్వం కలిగిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జన్మదినం మాకందరికీ సంతోషకరమైన శుభదినం అంటూ, అనుక్షణం ప్రతిక్షణం నాయకుని అడుగులో అడుగులు వేస్తూ, నాయకుడు నవీన్ రెడ్డి ఎదుగుదలను చూసి సంతోష పడుతూ, ఆయన చేసే ప్రతి కార్యక్రమంలో తన వంతు సహాయ సహకారాలు అందించే బీఆర్ఎస్ యువ నాయకుడు దినేష్ సాగర్ అన్నారు. ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పురస్కరించుకొని ఆయన నిండు నూరేళ్లు సంతోషకరమైన జీవితం గడపాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని, రాజకీయంగా ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, బీఆర్ఎస్ యువ నాయకుడు దినేష్ సాగర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ గౌడ్, సుమదిర్, కాటా సుధీర్, మధుసూదన్ రెడ్డి, డిజె ప్రవీణ్, నాగేష్, సాయి వరుణ్, ఉదయ్ గౌడ్,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గంగపురి రజిత- రాము, కొయ్యడ సంధ్య- రాజు








**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతరాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ విభవంగా జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం చిన్న కొర్పుల్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విరాళ దాతలు విగ్రహ దాతలు పిట్టల భాగ్యలక్ష్మి -సాంబయ్య ఆర్, ఐ గీసుకొండ, పిట్టల శివాని -శ్రవణ్ కుమార్, గ్రామంలోని వివిధ దాతలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపురి రాజేశ్వరి- చంద్రమౌళి గౌడ్, గంగపురి రజిత -రాము, కోయ్యడ సంధ్య- రాజు , కొయ్యడ కవిత-ఐలయ్య,తొగరు కళ్యాణి -రాజు, అన్న బోయిన రమాదేవి- రాజ్ కుమార్,కొయ్యడ యాకమ్మ సంతోష్,కొయ్యడ స్రవంతి -సుధాకర్ గౌడ్ తొలిఅక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం. గంగపురి గీత -సుధాకర్, పిట్టల స్రవంతి- రాజ్ కుమార్, కొయ్యడ లావణ్య -అశోక్, కొయ్యడ సంధ్య -శ్రీనివాస్, బొడ్డుపల్లి మాధవి-యాకయ్య, తొగరు హైమా యాకయ్య, తొగరు విజయ -దూడాలు, చింతల వేణుగోపాల్, బత్తిని ఎల్లయ్య, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్, ఆత్మకూరి సతీష్, బాల్లె రచన- రవి, ఇండ్ల ఏకాంబరం, పున్నం శ్రీనివాస్, కొయ్యడ సరిత- అనిల్ కుమార్, గంగపురి వరుణ్ సందేశ్, చింతల రామ్ చరణ్, కొయ్యడ నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్లో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- కళ్యాణాన్ని జరిపించిన శ్రీధర్ వర్మ ముదిరాజ్ సోదరులు
- కళ్యాణంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్
- మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, పటేల్ రోడ్డు చెన్నయ్య, మరియు పాల్గొన్న కాలనీ పెద్దలు
- కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చిన పటేల్ రోడ్డు కాలనీవాసులు







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్06:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్ శ్రీ శివ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం పెళ్లి ముహూర్తం ఖరారు చేశారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించిన మంటపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి కళ్యాణం వీక్షించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. మంటపంలో సీతారాములను ఆశీనులను చేసి అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. సీతమ్మకు మాంగళ్యధారణ జరుగుతున్న తరుణంలో భక్తులు పెద్ద ఎత్తున రామనామాన్ని స్మరించుకున్నారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణ ఘట్టం పూర్తయింది. శ్రీధర్ వర్మ దంపతులు కల్యాణంలో పాల్గొని పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భక్తుకు కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలుగా అందించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్నగర్ గౌరవ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం మరియు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెన్నయ్య ముదిరాజ్, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, దేవాలయ మాజీ అధ్యక్షులు కాలనీ పెద్దలు టైలర్ రమేష్,పెద్దలు నీరటి బిక్షపతి మరియు టైలర్ కుమార్ దేవాలయం కమిటీ మన్నే విజయ్, ధనరాజ్,తోటపల్లి లక్ష్మణ్, పిట్టల అంజిబాబు,నీరటి వాసు, వెంకటరమణ,పిట్టల ప్రదీప, మన్నె రవి,పి లక్ష్మి నారాయణ,చెన్నయ్య, పెద్దలు అశోక్ మరియు ఢిల్లీ మహేష్,సౌండ్స్ అశోక్ అన్న,శ్రీశైలం రిపోర్టర్ శివ,రంజిత్,గోపాల్ దొడ్డి, శేఖర్,నవీన్,చల్ల భరత్,కార్తీక్ వర్మ పొలముని ప్రశాంత్,నారాయణ మరియు వెంకటరమణ వర్మ, హనుమంతు,బాలరాజ్ మరియు పలు కాలనీలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**● కల్యాణ వైభోగమే.. ● భారీగా తరలివచ్చిన భక్తులు ● జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**






**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 6:** డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నర్సింహులపేట దంతాలపల్లి. మరిపెడ. కొరివి. తో పాటు వివిధ గ్రామాలలో జయపురం ముంగిమడుగు కొమ్మలవంచ రామన్నగూడెం దంతాలపల్లి బొడ్లాడ కొత్తపల్లి కుమ్మరి కుంట్ల ఊరంతా పందిళ్లు.. మదినిండా భక్తి పరవళ్లు.. జనక రాజపుత్రిక జానకీదేవికి దశరథ సుతుడు శ్రీరామచంద్రుడి కల్యాణం ఆదివారం కమనీయంగా జరిగింది.కల్యాణ వైభోగమే.. మండల కేంద్రంలోని శ్రీ యోగ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం ఘనంగా రాముల వారి కళ్యాణం నిర్వహించారుడోర్నకల్ నియోజకవర్గంలోని శ్రీరామనవమి సందడి సీతారాముల కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. లఘ్నంలో సీతమ్మ, రామయ్య శిరస్సులపై అర్చకస్వాములు కుమార చార్యులు దేవేందర్ శర్మ.పాటు వేద పండితులు జీలకర్ర, బెల్లం ఉంచారు. కల్యాణ విశిష్టతను వివరిస్తుండగా అర్చక స్వాములు వివాహ మహోత్స వాన్ని, స్వామి వారి కల్యాణంతో ప్రాంగణాలు వైకుంఠ శోభను సంతరించు తదితర ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలు రామాలయాల్లో ఘనంగా నిర్వహించా రు. అశేష భక్తజన సందోహం నడుమ వేద మంత్రాలు, మంగళ వాయిద్యా లతో పండితులు సీతారాముల కల్యాణమహోత్సవాన్ని వైభవంగా, అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. పానకం, వడపప్పు భక్తులకు పంపిణీ నిర్వహించారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు మండల కేంద్రంలో భక్తులు ఇచ్చిన విరాళాలతో కళ్యాణం వచ్చిన భక్తులు కు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు జైశ్రీరామ్ యూత్ సభ్యులు తెలిపారు అనంతరం మండల కేంద్రంలో స్వామివారి కల్యాణ సందర్భంగా సాయంత్రం ఏడు గంటల సమయంలో వాడవాడనా స్వామి వారి రథయాత్ర తో స్వామివారిని సన్నాయి డీజే సప్పులతో ఊరేగించారు ఈ స్వామి వారికి మహిళలు పెద్ద ఎత్తున మంగళారతులు ఇచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారుఅల్వాల నవీన్. కొండబత్తిని రవి. బొల్లం రమేష్ మోహన్ రావు. కే జగదీశ్వర్. సిహెచ్ విక్రమ్. పొన్నం శ్రీకాంత్. కర్ణాకర్ రెడ్డి. ముత్తయ్య. రామకృష్ణ. గౌని ఉపేందర్. యాదగిరి. కల్లెడ మధు బండి రమేష్. అల్వాల కిరణ్.తో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పలు సంఘాల నాయకులుతో పాటుతదితరులు పాల్గొన్నారు

## శ్రవణ్ శాస్త్రికి గుండ్రపల్లిలో పౌర సత్కారం



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ప్రముఖ వేద జ్యోతిష వాస్తు పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి కి మండలం గుండ్లపల్లి గ్రామంలో పౌర సన్మానం స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు సంయుక్తంగా సన్మానించారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కార గ్రహీత, ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డ్,జ్యోతిష వాస్తు బ్రహ్మ బూరుపల్లి శ్రావన్ శాస్త్రిని సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో వేద జ్యోతిష వాస్తు రంగాలలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపాలకృష్ణమూర్తి, వేద పండితులు నిఖిల్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కనపర్తి రమేష్,కోశాధికారి తాటిపర్తి అంజన్ రెడ్డి, వల్లెం కిషన్ రెడ్డి, బోల్ల చంద్ర మౌళి,దొంగల వేణు,బోల్ల శివకుమార్, తాటిపర్తి నాగేంద్రమ్మ, కాసు మల్లికర్జున్ రెడ్డి,మనుబోతుల రమణ రెడ్డి, సారా సాంబాశివుడు,పోతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం మహోత్సవానికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి

**● మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో శివాలయం హనుమాన్ దేవస్థానంలో జరుగుతున్న, శ్రీ సీతరాముల వారి కళ్యాణ మహోత్సవానికి నాగారం గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ,కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సోమయ్య,మూసిన శ్రీనివాస్,నెక్కొండ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లక్ష్మణ్ నాంపల్లి శ్రీనివాస్ లక్ష్మి జంగిలి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నైనాలలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం..

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్ 6:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంనైనాల గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆదివారం బూత్ అధ్యక్షులు నిమ్మకంటి యాకన్న జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చట్ల సంతోష్ మాట్లాడుతూ,రానున్న ఎన్నికలలో ఘన విజయానికి బిజెపి నాయకులు తమ సత్తా చాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్ పెరుమాండ్ల శివ సాయి ,తోట సురేష్ గిరిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణం మహోత్సవం

**● హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బొల్లికొండ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతరాముల వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన,నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మూసిన శ్రీనివాస్, నెక్కొండ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతి రెడ్డి,బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్,గ్రామ పార్టీ అధ్యక్షులు బాణోత్ చంద్రు, డప్పు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**● నెక్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాయిని అనుష-అశోక్**

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 46వ, ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ బిజెపి మండల అధ్యక్షులు అనూష- అశోక్ పార్టీ జెండాను ఎగరవేసి పార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయి పంపిణీ చేయడం జరిగింది.అనంతరం నాయని అనూష అశోక్ మాట్లాడుతూ..దేశ హితమే ధ్యేయంగా,ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా,భారతదేశాన్ని విశ్వగురువు గా నిలపాలన్న లక్ష్యంతోఎందరో కార్యకర్తల, నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై.. ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ ఆలంబనగా క్రమశిక్షణ,అకుంఠిత దీక్ష, అంకితభావానికి ప్రతిరూపమై.. దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై..ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుగా మనం ఉన్నందుకు గర్విద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దామరచర్ల రామారావు,శ్రీరంగం శ్రీనివాస్. జిల్లా కౌన్సిల్ మెంబర్ సింగారపు సురేష్,తాళ్లూరి లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి,జమ్ముల సుధాకర్,శ్రీరంగం సంపత్, రాంపల్లి రాజగోపాల్,గడ్డల సతీష్,బొమ్మల పెల్లి జయప్రకాష్,చంద్రుగొండ అశోక్, సుధీర్, కక్కెర్ల అనిల్ కుమార్,కొయ్యడ అనిల్ కుమార్ గౌడ్ తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నారు



## జనవికాస ఆధ్వర్యంలో జల దానం చలివేంద్రం ప్రారంభోత్సవం



**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 6:** మండలంలోని నరసింహుల పేట బస్టాండ్ ఆవరణలో జన వికాస ఆధ్వర్యంలో చౌడారపు నాగలక్ష్మి శ్రీనివాస్ సౌజన్య సంతోష్ సహకారంతో చలివేంద్రం ఆదివారం.ప్రారంభించడం జరిగింది. చౌడవరపు నాగలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి మండుటెండల్లో వచ్చి పోయే రహదారుల కోసం దాహార్తిని తీర్చడానికి నీల్ల దానం ఎంతో గొప్పదన్నారు అన్ని దానాలలో నీల్ల దానం మహాదానం రహదారుల కోసం మండలంలోని సంతకు వచ్చినవారు వివిధ గ్రామాల నుంచి వారి పనులకు వచ్చినప్పుడు దాహం వేసి ఎవరిస్తారు అని ఎదురు చూస్తూ ఉంటారు అలాంటి వారికోసం ఈజలదానం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు జల దానం కార్యక్రమానికి చౌడారపు శ్రీనివాస్ చౌడారపు నాగలక్ష్మి సంతోష్ సౌజన్యన బొల్లం మంగమ్మ గడ్డం మంగమ్మ గవిని లక్ష్మి చెన్నూరిమంజుల సౌజన్య విక్రం చందన రవి బాలవికాస సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య గుగ్గిళ్ళ స్వర్ణలత గుగ్గిళ్ళ స్వరూప రాణి లీడర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

## బీజేపీ పార్టీ 46 ఆవిర్భావ దినోత్సవాలు




**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 6:** మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి సురబోయిన సతీష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమే ముందు, దేహమైన, కుటుంబమైనా ఆ తర్వాతే అనే సిద్ధాంతంతో, అంత్యోదయ లక్ష్యంతో, వికసిత్ భారత్ ధ్యేయంగా, జాతీయ వాద భావనలతో, జాతీయ సమైకృత పట్ల నిబద్ధతతో, ప్రగతిశీల దృక్పథంతో, ప్రజాస్వామ్య పద్ధతులతో లౌకిక వాదాన్ని అలంబనగా చేసుకొని, రాజ్యాంగ స్ఫూర్తిని అండగా మలుచుకుని, విలువలతో కూడిన రాజకీయాలతో సుపరిపాలన అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, మరియు మండల ప్రజల అందరికీ హార్దిక శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మైదం సురేష్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి అన్న మండల ప్రధాన కార్యదర్శి మెరుగు యాకయ్య బీజేవైఎం మండల ప్రెసిడెంట్ సూరబోయిన సందీపు బూత్ అధ్యక్షులు అంజి కుమార్ కాలునాయక్ బానోత్ రమేష్ జంపయ్య తదితరులు పాల్గొన్నారు

## సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



**తొలి అక్షరం/కురవి ఏప్రిల్ 6:** సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలోని ఉన్న పెద్దలు అందరూ కలిసి గ్రామ కమిటీ సభ్యులైన కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు అలాగే సాయంత్రం అవగానే ఆ కమిటీ సభ్యులు అందరూ కలిసి గ్రామ ప్రజలం దరికీ అన్నదానం నిర్వహించారు గ్రామ పెద్దలు అయినటువంటి మద్ది వెంకట్ రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షుడైన జక్కుల వెంకట రెడ్డి యువ నాయకుడు అయిన చిన్న రామిరెడ్డి యువకులు ప్రజలు అధిక సంఖ్యలో మహానదాన కార్యక్రమానికి పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

● ఎల్‌హెచ్‌పిఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ జరుపుల రాజు నాయక్ ఆధ్వర్యంలో కనుల పండుగగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ● స్వామివారి కల్యాణోత్సవానికి పోటెత్తిన భక్తజనం ● ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన టీయుడబ్ల్యూజే (ఐజేయు) మఫ్ఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీను)





**తొలి అక్షరం/కేశంపేట, ఏప్రిల్06:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పుట్టవాని గూడ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో ఎల్ హెచ్ పిఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు, జనసేన షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జరుపుల రాజు నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) మఫ్ఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీను ) హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవం భక్తి పరవశంతో నిండిన వేడుక అని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామ నామ స్మరణ చేస్తూ భక్తి పారవశ్యంతో పరవశిస్తారని అన్నారు. హిందూ ధర్మంలో శ్రీరాముడి స్థానం హిందూ లోకానికి ఆదర్శమని అన్నారు. శ్రీరామచంద్రమూర్తి తనకు ఎన్ని కష్టాలు వచ్చినా తన ధర్మాన్ని మాత్రం తప్పలేదని, ఆయన పాలన ఆదర్శంగా నిలిచిందని అన్నారు. హిందూ ధర్మంలో శ్రీరాముడు స్థానం మన హిందూ లోకానికి మొత్తం తెలుసని, ఆయన ఏకపత్నివ్రతుడిగా పేరుంది ఆదర్శమూర్తిగా వెలుగొందారని అన్నారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కేసిపోయి, జై శ్రీరామ్ అనే నినాదాలతో మారుమోగింది. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన జరుపుల రాజు నాయక్ తో పాటు గ్రామస్తులను అభినందించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి పేపర్ శ్రీనివాస్ చేతుల మీదుగా బట్టల పంపిణీ చేశారు. అనంతరం పేపర్ శ్రీనివాస్ ను గ్రామస్తులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) శివకుమార్, రాజు, మాజీ సర్పంచ్ జగన్ నాయక్, గుడి చర్మన్ జంగా నారాయణ, పొటర్ల బాలరాజ్, మల్లెల కృష్ణ, తోకల బాలరాజ్, జంగా శేఖర్, తిమ్మాగాలా రవి, సదానంద్ గౌడ్, దోశడా అంజి, పెద్దిని ప్రభాకర్, ఏముల ఆంజనేయులు, పట్నం కుమార్, తోకల నందు, జంగా రాజు యాదవ్, క్యాసరం శ్రీశైలం యాదవ్, తోకల ఆంజనేయులు, దాసరి నరసింహ, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్రేతా యుగంలో శ్రీరాముని జన్మదినం... ఈ యుగంలో నవీనుని జన్మదినం

● రామాయణంలో శ్రీరాముని తిరుగులేదు... రాజకీయంలో నవీన్ రెడ్డికి ఎదురు లేదు ● శ్రీరామునికి హనుమంతుడు అండ... నవీనునికి ప్రజలే అండదండ ● 14 సంవత్సరాల అరణ్యవాసం తర్వాత శ్రీ రామ పట్టాభిషేకం... 13 మంది ఎమ్మెల్యేలు అడ్డొచ్చిన పోరాడి గెలిచిన నవీనుని విజయం ● ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్06:** 14 సంవత్సరాల అరణ్యవాసం తర్వాత శ్రీరామ చంద్రమూర్తికి పట్టాభిషేకం జరిగితే, 13 మంది ఎమ్మెల్యేలు ఓడించాలని ఎంత ప్రయత్నం చేసినా, తన జీవితంలో అపజయం అన్నదే లేదని, ప్రజల అండదండలతో విజయకేతనం ఎగురవేసి పోరాట యోధుడిగా భారత రాష్ట్ర సమితి పార్టీలో గుర్తింపు పొందిన, రాజకీయంలో తనకు ఎదురులేదని నిరూపించుకున్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆశీర్వదించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నవీన్ రెడ్డి విజయం తనకెంతో సంతోషాన్నిచ్చిందని, ఇలాగే పార్టీని పటిష్టపరిచి ముందు ముందు రాజకీయాల్లో గొప్పగా ఎదగాలని, ప్రజాభిమానం చూరగొనాలని, రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి ప్రజాభిమానం సంపాదించుకోవాలని అధినేత కెసిఆర్ సూచించారు. శోభావెంకట్రాం రెడ్డిల ముద్దుల కుమారునిగా జన్మించి, రాజకీయ ఆరంగేట్రంలోనే జడ్పిటిసి గా గెలిచి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఎన్నికయి, ఆ తదనంతరం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఎమ్మెల్సీగా గెలిచి విజయకేతనం ఎగురవేసిన ప్రజా నాయకుడు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన జన్మదినం సందర్భంగా ఆ దేవదేవుని ఆశీస్సులతో, శ్రీరామచంద్రుని కరుణ కృప కటాక్ష వీక్షణాలతో సుఖ సంతోషమైన జీవితం గడపాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని, రాజకీయంగా అత్యున్నతమైన పదవులలో వెలుగొందాలని, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కుటుంబంతో మమేకమై, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటూ, పార్టీ కొరకై అహర్నిశలు శ్రమ పడుతూ, పార్టీ పటిష్ఠానికై ప్రజల్లో ఉంటూ, ప్రజా నాయకుడిగా ఎదుగుతున్న నవతరం యువ నాయకుడు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు.



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు



● ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో మధ్యాహ్న భోజనం ● యువ నాయకుడు దినేష్ సాగర్ మరియు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్06:** నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తూ, ఎవరికి ఏ కష్టం వచ్చినా అన్ని తానై ముందుంటూ, రాజకీయంగా అందరినీ కలుపుకుంటూ పోతూ, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా, షాద్నగర్ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల వృద్ధాశ్రమంలోని వృద్దులకు బీఆర్ఎస్ యువనాయకుడు దినేష్ సాగర్ ఆధ్వర్యంలో ఆయన అభిమానులు మరియు బీఆర్ఎస్ నాయకులు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాలలో కెల్లా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో గొప్పదని భావించి, కొంతమందికైనా కడుపునిండా భోజనం పెట్టే అవకాశం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదిన సందర్భంగా తమకు కలిగిందని అభిమానులు సంతోషపడ్డారు. మధ్యాహ్న భోజన కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తపరుస్తూ వృద్ధాశ్రమంలోని వృద్ధులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని, జీవితాంతం సుఖసంతోషాలతో ఆనందాలతో గడపాలని, ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ గౌడ్, దినేష్ సాగర్, సుమదిర్, కాటా సుధీర్, మల్లేష్ ,మధుసూదన్ రెడ్డి, డిజె ప్రవీణ్, నాగేష్, ప్రకాష్ , సాయి వరుణ్, అవినాష్, ఉదయ్ గౌడ్, ఇంతియాజ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి





**తొలి అక్షరం/హనుమకొండ, ఏప్రిల్ 6:** శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం హన్మకొండ రుద్రేశ్వర స్వామి వేయి స్థంబాల గుడిలో జరిగిన నిమి వంశోద్ధవులు, మిథిలా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు పుత్రి యగు ఛి.ల.సౌ సీతమాహలక్ష్మి – రఘు వంశోద్ధవులు , అయోధ్యా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ దశరథ మహారాజు జ్యేష్ట పుత్రుడు ఛి. శ్రీ రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, మాడిశెట్టి రాజ్ కుమార్, మాడిశెట్టి సతీష్, పల్లె రాహుల్ రెడ్డి, పల్లం రమేష్, ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి!

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు**



**తొలి అక్షరం/హనుమకొండ, ఏప్రిల్ 6:** వర్ధన్నపేట టౌన్ పరిధిలో ఉన్న రామాలయంలో అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ స్థానికుడైన మాజీ ఎమ్మెల్యే బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ని స్టేజి వద్దకు పిలిచి ఆహ్వానించకపోవడం దేవుడు అందరికీ సమానమే, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కైనా, ఎవరైనా అందరినీ గౌరవించడం మానవుని లక్షణమని, అది ఒక సంస్కరం ఆధునిక యుగంలో ఇంకా కుల వివక్షత చూపుతూ ఒక దళిత ప్రజాప్రతినిధి నీ ఆహ్వానించకపోతే మామూలు సామాన్యులను దళితులను ఇంకా ఎలా గుడి వద్ద ఉంచుతారని, ఇప్పటికైనా ప్రజలు దళితులను కించపరచడం అవమానపరచడం అగౌరవ పరచడం మాను కోవాలని ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తి, వ్యక్తులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తూ నిర్వాహకులు తక్షణమే క్షమాపణ చెప్పాలని, మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ తరఫున దళితులకు ఎక్కడైనా అన్యాయం జరిగిన కించ పరుస్తూ మాట్లాడిన వారి కోసం పార్టీలకు అతీతంగా ఉద్యమి స్తానని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి: సబిత ఇంద్రారెడ్డి

**తొలి అక్షరం/కందుకూరు,ఏప్రిల్ 6:** ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లిలో సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. సబితా ఇంద్రారెడ్డికి వేద పండితులతో పాటు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని, భగవంతుని కృపకటాక్షాలు ఉట్లపల్లి గ్రామం, నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భగవంతుని కృప ప్రజలపై ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పురాతన దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమకు తీరిన సమయంలో దేవాలయాలకు వెళ్లాలని సూచించారు.